www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME




తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 159 | శనివారం | 05, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

### గ్రూప్-1 నియామకాలకు

# లైన్‌క్లియర్

◆ జీవో 29ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 4(వార్త వేదిక సూర్య):** గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లియర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో

మిగతా 2లో..

### రేషన్ కార్డుదారులకు

# కేంద్రం శుభవార్త

◆ ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు



**హైదరాబాద్,ఏప్రిల్ 4(వార్త వేదిక సూర్య):** రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు-ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని

మిగతా 2లో..

### శ్రీరామనవమి శోభాయాత్రకు

# భారీ బందోబస్తు

◆ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు

◆ సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్ 4(వార్త వేదిక సూర్య):** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్ర

మిగతా 2లో..

- మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- అవసరమైన నిధులు... భవనాలు... నియామకాలపై నివేదిక అందజేయండి
- వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



# విద్యార్థి కేంద్రంగా యూనివర్సిటీలు పని చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలోని విశ్వ విద్యాలయాలన్నీ విద్యార్థుల కేంద్రంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే కోర్సులు ఉండాలని, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

ప్రస్తుతం ప్రభుత్వ విశ్వ విద్యాలయాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి, ఆర్థిక స్థోమత లేని కుటుంబాల నుంచే విద్యార్థులు వస్తున్నారని.. వారికి సరైన భవిష్యత్ కల్పించేలా మన బోధన ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్థిక స్థోమత ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంచుకొని ప్రైవేటు విశ్వ విద్యాలయాల వైపు వెళ్లిపోతున్నారని.. వారితో ఎదురయ్యే పోటీని ప్రభుత్వ విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఎదుర్కోవాలంటే డిమాండ్ ఉన్న కోర్సులనే మనం బోధించాల్సి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. గతంలో నియమించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారనే భావనతో పలు విశ్వ విద్యాలయాల్లో పెద్దగా ప్రాధాన్యం లేని కోర్సులను బోధిస్తున్నారని, వాటిని రద్దు చేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు.

మిగతా 2లో..

### మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు

## విధాన పత్రం రూపొందించండి

◆ జీవన నైపుణ్యాలు పెంపొందించే దిశగా విద్యా విధానం ఉండాలి

◆ భాష, విషయ పరిజ్ఞానం రెండూ ప్రధానమే

◆ విద్యా కమిషన్ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు

మిగతా 2లో..



వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంటా చక్రపాణి, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గంగాధర్, విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, తదితరులు.

### హిందువుల రక్షణపై

# దృష్టి పెట్టండి

**బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన**



**బ్యాంకాక్,ఏప్రిల్ 4(వార్త వేదిక సూర్య):** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లా దేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్ లాండ్ బ్యాంకాక్‌లో 6వ

మిగతా 2లో..



తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

# టీటీడీ సిఫార్సు లేఖల కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక పోర్టల్

◆ టీటీడీ దర్శనానికి ప్రత్యేక పోర్టల్ అందుబాటులో

◆ ప్రజాప్రతినిధులు ఇకపై పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలు

◆ పోర్టల్‌లో లేని లేఖలను టీటీడీ అంగీకరించదు



**తిరుమల:** తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇకపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఇచ్చే సిఫార్సు లేఖల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ ద్వారా లేఖలు పంపించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు భక్తులకు ఇచ్చే విఐపి బ్రేక్ దర్శనం, రూ. 300 ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించిన లేఖలన్నీ ఈ పోర్టల్ ద్వారానే సమర్పించాల్సి ఉంటుందని

మిగతా 2లో..

# బట్టబయలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం

- మొన్న డీలిమిటేషన్ పేరుతో ఒక్కటయ్యారు
- నిన్న వక్ఫ్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్‌తో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేశారు
- ఈరోజు మజ్లిస్‌ను గెలిపించేందుకు రెండు పార్టీలు పోటీకి దూరమయ్యాయి
- ఇక బీఆర్ఎస్ అవినీతి కేసుల సంగతి సరేసరి... నీరుగార్చేశారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయింది. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం కొనసాగుతోంది. డీలిమిటేషన్ పేరుతో మొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్. త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నయి.

ఈ బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పని చేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయి. అట్లాగే నిన్న పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై నిర్వహించిన ఓటింగ్ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్

మిగతా 2లో..

# స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించడం చరిత్ర

- అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు
- నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వ అండ
- యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- 59 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిది
- ఫ్యూచర్ సిటీ నిర్మాణం, ఐటీ సెక్టార్ విస్తరణతో లక్షల మంది ఉపాధికి బాటలు
- గత పాలకుల నిర్లక్ష్యంతో ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన చాలా మంది వైటిపిఎస్ నిర్వాసితులు
- సైబర్ గార్డెన్లో అర్హులైన వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్‌లో శుక్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## హెచ్.సి.యు.భూములపై ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు చెంపదెబ్బ

**సుప్రీం తీర్పుపై బా.జ.పా.హర్షం**



మోత్కూరు, ఏప్రిల్ 04 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు మెట్టికాయలు వేసిందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించుకొని ఆందోళన చేస్తున్న విద్యార్థులపై, మద్దతు వెళ్లిన బా.జ.పా.నేతలను అక్రమ కేసులు పెట్టిందని, ఈ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని మధుసూదన్ డిమాండ్ చేశారు. హెచ్.సి.యు.భూముల విషయంలో ఆ యూనివర్సిటీలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకూడదని ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మటానికి పెట్టి విద్య వ్యవస్థను నష్ట పరిచే విధానం ప్రభుత్వం పూనుకుంటే బా.జ.పా.ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## మహనీయుల జయంతి సభలను ప్రతి గ్రామంలో ప్రభుత్వమే జరుపాలి

**కె వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున**

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య): ఏప్రిల్ మాసంలో జరుగు మహనీయుల జయంతి సభలను ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వమే అధికారికంగా విజయవంతముగా జరుపాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం కె వి పి ఎస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. నల్గొండ లో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 5 న బాబు జగజీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఏప్రిల్ మాసం వివక్ష అంటరానితనం దేవాలయం ప్రవేశ నిరకరణ దళితులకు ఇండ్లు కిరాయికి ఇవ్వకపోవడం కుల దురంహకారం హత్యలు కులాంతర వివాహితులపైన దాడులు ఇలాంటి సంఘటనలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఏప్రిల్ చివరి వారంలో పూలె అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. కవులు కళాకారులు మేధావులు ప్రజసంగాలా నాయకులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు విధాన పత్రం రూపొందించండి

(మొదటి పేజీ తరువాయి)

అర్థం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసు కోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఐసీసీసీలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.

విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాం పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు.

ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగు రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన

## టీటీడీ సిఫార్సు లేఖల కోసం తెలంగాణ ప్రజాప్రతినిధులకు ప్రత్యేక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

అధికారికంగా ప్రకటించారు. భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై ప్రజాప్రతినిధులు ఈ పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలను తయారు చేసి, వాటిని సంతకం చేసిన తర్వాత స్కాన్ చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం భక్తులకు అసలు లేఖను అందజేయవచ్చు. ఈ విధానం ద్వారా ప్రజాప్రతి నిధులు ఇచ్చే లేఖలకు ఒక ప్రత్యేకమైన సమర్థవైన విధానం నెలకొంటుందని అధికారులు పేర్కొన్నారు.ఈ పోర్టల్లో నమోదైన లేఖల వివరాల ప్రకారమే టీటీడీ భక్తులకు దర్శన అనుమతులను మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. పోర్టల్లో లేనిలాని లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం అంగీకరించ దని తెలియజేశారు. ప్రజాప్రతినిధులకు ఈ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే యూజర్ గైడ్ కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరూ ఈ కొత్త విధానాన్ని పాటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు-మిస్రీ వెల్లడించారు.







## ఘనంగా వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం
# హాజరైన నందమూరి బాలకృష్ణ, మీనాక్షి చౌదరి

హైదరాబాద్,ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య): వారాహి సిల్క్స్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇది జాతీయ దుస్తుల ప్రియులకు స్వర్గధామం. ఈ కార్యక్రమానికి లెజెండరీ నందమూరి బాలకృష్ణ, మీనాక్షి చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై గ్రాండ్ ఓపెనింగ్ చేశారు. మణిదీప్ ఏచూరి & డా. స్పందన మద్దుల యాజమాన్యంలో వారాహి సిల్క్స్ మరొక బ్రాంచ్ ను వేడుకగా నిర్వహించారు. KPHB రోడ్ నెం1లో నాలుగు అంతస్తుల షోరూమ్‌లో ప్రత్యేకమైన ఎంపిక చేయబడిన చీరలను అందిస్తుంది. మీరు నాణ్యమైన కంజీవరం, బనారసీలు, పోచంపల్లి, అధునాతన డిజైనర్ చీరల కోసం వెతుకుతున్న వారికి ఇది ఒక చక్కని వేదికగా ఉంది. కేవలం రూ.999 నుంచే ఇక్కడ అద్భుతమైన కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. కస్టమర్ల కోసం రూ.15,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన కొనుగోళ్లపై 22 %జ% గోల్డ్ కాయిన్‌ను ఉచితంగా అద్భుతమైన లాంచ్ ఆఫర్‌ను నిర్వాహకులు ప్రకటించారు.

# విద్యార్థి కేంద్రంగా యూనివర్సిటీలు పని చేయాలి

ఆయా కోర్సులకు సంబంధించి ఉన్న ప్రొఫెసర్లకు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు అప్పగించాలని సీఎం పేర్కొన్నారు. కొందరు ప్రొఫెసర్లకు రిహాబిలిటేషన్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చొద్దని సీఎం సూచించారు. ఈ సందర్భంగా ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు తమ విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ల కొరత, భవనాలు, ఇతర వసతుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. యూనివర్సిటీల బాగుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం తెలిపారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు అంతా సమావేశమై తమ ఉమ్మడి సమస్యలు, అలాగే యూనివర్సిటీల వారీగా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో సమావేశం కావాలని సీఎం సూచించారు.

అనంతరం యూనివర్సిటీల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని సీఎం సూచించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాస రాజు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివారెడ్డి, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డాక్టర్ టి.యాదగిరిరావు, ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ప్రొ.జి.ఎన్. శ్రీనివాస్, ప్రొ.ఉమేష్ కుమార్, ప్రొ.సూర్య ధనంజయ్, ప్రొ.కిషన్ కుమార్ రెడ్డి, ప్రొ.టి.గంగాధర్, ప్రొ. ఏ.గోవర్ధన్, ప్రొ.వి.నిత్యా నంద రావు, ప్రొ.ఘంటా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## బట్టబయలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కటై కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసినయ్. ఈరోజు జీహెచ్ ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ కు చివరి రోజు. అయినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టకుండా మజ్లిస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచాయి. ఇక అవినీతి కేసుల సంగతి సరే సరి. ఎన్నికలకు ముందు కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసహా కాంగ్రెస్ నాయకులంతా కోడైకూశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం, ధరణి పోర్టల్‌లో వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ అవినీతి చేశారని పదేపదే ప్రచారం చేశారు.

అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుం బాన్ని జైలుకు పంపుతామని కాంగ్రెస్ నేతలు... తీరా గెలిచాక డబ్బు సంచులకు అమ్ముడుపోయి బీఆర్ఎస్ తో కుమ్మకై అవినీతి కేసులన్నీ నీరుగారుస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడంవల్ల గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు పోటీ చేయాల్సిన 30 చోట్ల మజ్లిస్ పోటీ చేసి గెలిచింది. ఇప్పుడు బీసీ జాబితా ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడంవల్ల విద్య, ఉద్యోగాల్లో బీసీలకు తీరని అన్యాయం జరగబోతోంది. ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ చేతుల్లో పెట్టడానికి సిద్ధమ య్యాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు, కుమ్మక్కు రాజకీయాలపై తెలంగాణ సమాజం ఆలోచించాలని కోరుతున్నా.

# స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించడం చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్‌తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు.

"ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యో గాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువ కులందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని" మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు.

లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు.

హైదరాబాద్ నగరాన్నివిస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఔటర్ రింగ్ రోడ్- రీజినల్ రింగ్‌రోడ్ మధ్యన చేయా ల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళు తున్నదని వివరించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యో గాలు ఇస్తామని చెప్పిన గత పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్‌కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయ డానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు.

మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజురు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు- ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే.

## గ్రూప్-1 నియామకాలకు లైన్‌క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.


www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183




## అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**



**సికింద్రాబాద్, ఏప్రిల్ 04(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ లో అకాల వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా శు క్రవారం ఆమె మాట్లాడుతూ... ప్రజలకి అతి అవసరం అయితే తప్ప బయటికి రావొద్దు అని పేర్కొన్నారు. అలాగే ఈదురు గాలులతో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో తలెత్తిన పరిస్థితిలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యల కొందాం సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోడ్ల పై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలను తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా, మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ మండల అధికారులు జిహెచ్ఎంసి పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు

## వెస్ట్ మారేడ్పల్లిలో కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పర్యటన

**సికింద్రాబాద్ ఏప్రిల్ 04(వార్త వేదిక సూర్య):** నిన్న కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వెస్ట్ మారేడ్పల్లి కెనడి హై స్కూల్ లేన్ లో డ్రైనేజ్ పొంగిపోతున్న సందర్భంగా శుక్రవారం ఈ విషయం తెలుసుకున్న స్థానిక మోండా




మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వెంటనే అక్కడికి చేరుకుని హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి సిబ్బంది తోని క్లీనింగ్ చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా శు క్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... బస్తీలో ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఆ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు

## శ్రీ సీతారాముల కళ్యాణానికి ఆహ్వాన పత్రిక

**ఎల్ బి నగర్,ఏప్రిల్ 04 (వార్త వేదిక సూర్య):** ఎల్ బి నగర్ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఈ నెల 6 న జరిగే శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను



ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి అందజేసిన కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ ఈఓ లావణ్య, మాజీ ధర్మకర్త మధుసాగర్, ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు సంతోష్, ముత్యాల శర్మ, పవన్ పాల్గొన్నారు.

## డీసీ రవి కుమార్ గగన్ పహాడ్ వద్ద నీటి నిల్వ కేంద్రం నిర్వహణపై సత్వర తనిఖీ

**మైలర్‌దేవ్‌పల్లి 04 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఓల్డ్ కర్నూల్ రోడ్డు గగన్ పహాడ్ వద్ద ఉన్న నీటి నిల్వ కేంద్రాన్ని శుక్రవారం డీసీ రవి కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్శనలో ఆయన నీటి నిల్వ కేంద్రం నిర్వహణ, పరిశుభ్రత, నీటి నాణ్యత, దోమల నివారణ చర్యలు, మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయో అనే



అంశాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా డీసీ రవి కుమార్ అధికారులకు నీటి నిల్వ కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా డీసీ రవి కుమార్ మాట్లాడుతూ, "నీటి నిల్వ కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని" అధికారులను ఆదేశించారు.

## అంగన్వాడీ టీచర్స్‌కి అదనపు పనులు, బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(వార్తా వేదిక సూర్య):** అంగన్వాడీ టీచర్స్ కి స్థానిక అధికారులు అదనపు పనులు కేటాయించటం వలన సెంటర్స్ నిర్వహించడం కష్టం గా మారుతుంది,కావున అంగన్వాడీ టీచర్లకు అదనపు పనులు బి ఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మోతిలాల్ కి మెమొరాండం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అదనపు పనుల వలన తల్లి పిల్లల ఆరోగ్య రక్షణ, ప్రీ స్కూల్ నిర్వహణ, రికార్డ్ పనులు, ఆన్ లైన్ పనులు, చేయటం కష్ట తరం అవుతుంది, టీచర్స్ పై అదనపు పని భారం పడుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. బిఎల్ఓ డ్యూటీ ల వల్ల రాజకీయ కక్షలకు అంగన్వాడీ టీచర్ల బలవుతున్నారని అన్నారు.

కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం లు కి అనేక మార్లు వినతిపత్రం ల ద్వారా నిరసన ల ద్వారా, సమస్యలని ప్రభుత్వాల ద్రుష్టి కి తీసుక వెళ్లిన నేపథ్యంలో.

కేంద్రం ప్రభుత్వం F NO-24/4/2023.CD-1( E 104875) dated. 12/03/2025 డిప్యూటీ కార్యదర్శి అంగన్వాడీ సర్వీస్ మినిస్టరీ W&C న్యూ ఢిల్లీ వారి ఆదేశాలు ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయం వారి ఆదేశాలు ప్రకారం LR NO 5009 ICDS. 2, 2024 dated, 29/03/2025 ప్రకారం అదనపు పనులు



మినహాయించి అంగన్వాడీ సెంటర్ లో డ్యూటీలు చేసే విధంగా చూడాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్కులర్ అమలు చేసి అంగ న్వాడిలపై పని భారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక జిల్లా ప్రధాన కార్యదర్శి యడమ సుమతమ్మ, గట్టుపల్లి గోపిక, మూడావత్ శ్రీదేవి, కొండోజు గోవిందమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తాం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నాంపల్లి ఏప్రిల్ 4 న్యూస్(వార్త వేదిక సూర్యా):** రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఆవరణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనం తరం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఉంటుంది అనడానికి నిదర్శనం ఈ సన్నబియ్యాన్ని అందించడమేనని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అవి తినకుండా అమ్ముకునేవారని ఆ లాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వమే సన్నబియాని అందించి వారు తినడానికి వీలుగా ఉండే అవసరమైన బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపాడు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు వున్న లబ్ధిదారులకు సన్నబియ్యం అందించి నేడు వారి కండ్ల ల్లో ఆనందాన్ని చూస్తున్నామని అన్నారు . తొరలో ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సన్న బియ్యంతో పాటు నిత్యవసర పలు వస్తువులను ఉచితంగా లేక చౌక ధరలు అందించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపాడు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రైతులు తమ పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని ప్రభుత్వం అందించే మద్దతు ధర రైతులకు లభిస్తుందన్నారు. దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా



ధాన్యానికి మద్దతు పొందాలని ఆయన తెలిపాడు.మండలంలోని గానుగపల్లి గ్రామంలో బయటపడ్డ నకిలీ మద్యంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని దానికి కారణమైన వారందరినీ కఠినంగా శిక్షిస్తామన్నారు.

## జిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 7 ఎంపీడీవో, 16న కలెక్టరేట్ ధర్నాలను జయప్రదం చేయండి : సిఐటియు

**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 4, (వార్తా వేదిక సూర్య):** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఈనెల7న ఎంపీడీవో,16న కలెక్టరేట్ ధర్నాలను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



నల్గొండ జిల్లాలో 84 గ్రామపంచాయతీలలో సుమారు 3500 మంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్స్ గా పనిచేస్తున్నారని వీరికి ఆరు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని ప్రకటించిన పంచాయతీ కార్యదర్శులు చెక్కులు ఇవ్వకుండా డబ్బులు డ్రా చేసి ఇస్తున్నారని దీనితో ఏ నెల వేతనం ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని కార్మికుల వేతనాలు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల అమలు చేస్తామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్న హామీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు. మంత్రులకు అధికారులకు ఎన్నిసార్లు తమ సమస్యలు విన్నవించిన కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే కార్మికులు పోరాట బాట పట్టారు మండల కలెక్టరేట్ ధర్నాలతో ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు వెళతామని హెచ్చరించారు.

## గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4(వార్తా వేదిక సూర్య):** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని వారి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించి గాంధీ సూక్తులు అనే పుస్తకాన్ని అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి గాంధీ సంస్థలు చేస్తున్నటువంటి కార్యక్రమాలగురించి వివరించడం జరిగింది, గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లి మనం నష్టపోతున్నటువంటి పర్యావరణం ,స్వదేశీ విజ్ఞానం గురించి అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో లక్ష గాంధీజీ ప్రతిమలను ప్రదర్శించి స్వదేశీ మేళాను నిర్వహించబోతున్నట్లు మంత్రి కి వివరించడం జరిగింది. దానికి స్పందించి మంత్రి తమ యొక్క



సహాయ సహకారాలు ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి .గాంధీ విజ్ఞాన కేంద్రాల కమిటీ కన్వీనర్ గాంధారి ప్రభాకర్ .రాష్ట్ర కార్యదర్శి యానల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో 51 దరఖాస్తులు స్వీకరించిన ఆర్పీలు

**మైలర్‌దేవ్‌పల్లి, 04 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి పరిధిలో టీ ఎన్ జి ఓఎస్ వార్డ్ కార్యాలయంలో ఆన్లైన్ లో చేసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులను ఆర్పీలు హేమలత, మణెమ్మ లు దరఖాస్తులను ఎస్ సి 13, ఎస్ టీ 01, బి సి 33, ఓ సి 04 మొత్తం 51 శుక్రవారం ఉదయం10 గంటల నుంచి 4 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్పీలు హేమలత , మణెమ్మ మాట్లాడుతూ "ఈ పథకం ద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తాయి, వారి సామర్థ్యాలను అభివృద్ధి చేసే విధంగా పనులు తీసుకురావడం ముఖ్యమైంది. యువతకు ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తును మెరుగుపరచడానికి సహాయపడతాయి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం ద్వారా అనేక యువకులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు గట్టి అవకాశాలను పొందుతున్నారు. సమాజంలో యువతకు మేలు చేసే ఆలోచనలు, అవకాశాలు మేము కూడా సాధ్యమైనంత వరకు అందిస్తామని వారీ చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్ పద్మాలత మహిళాలు పాల్గొన్నారు.









## అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన

# రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 04(వార్త వేదిక):** జిల్లాలో గురువారం నాడు కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు, వడగళ్ల వానతో, నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.

శుక్రవారం తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి మరియు దయ్యంబండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానకు వరి చేనులు, మామిడి తోటలు కాయగూరల పంటలు, మిర్చి వంటి కొన్ని రకాల పంటలు వేసినందున్న చేతికి వచ్చిన పంటలు రైతులు నష్టపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన పంట పొలాలు, తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో, క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యనాయక్, హార్టికల్చర్ అధికారి సుభాషిణి, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**వలిగొండ ఏప్రిల్ 4 (వార్తా వేదిక సూర్య ):** ఈనెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో జరుగు మహా బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక మండల నాయకులు పిలుపునిచ్చారు.

శుక్రవారం మండల కేంద్రంలో సామాజిక ప్రజా సంఘాల మండల విస్తృత సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్, మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నగేష్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అందరూ ఏకగ్రీవంగా 14వ తేదీన జరిగే మహా బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని, మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మార్వో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించి వలిగొండ పట్టణంలో ఎస్సీ కాలనీ మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మండల కేంద్రంలో సభ నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి అంబేద్కర్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సామాజిక ప్రజా



సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు సిర్పంగి స్వామి,సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య,పెరుమాండ్ల యాదగిరి, రాపోలు పవన్ కుమార్, దుబ్బ రామకృష్ణ, సంగిశెట్టి క్రిస్టఫర్,శీలం స్వామి, దుబ్బ లింగం, కాశమల్ల శేఖర్, చేగూరి అజయ్,సలిగంజి బిక్షపతి, మస్కు నరసింహ,జోగు అంజయ్య, పోలేపాక మత్స్యగిరి, ఎడవెల్లి అనిల్, కందుల అంజయ్య,పోలేపాక కుమారస్వామి, ఏటెల్లి నరసింహ, సుద్దాల సాయికుమార్,సూరారం మధు,పల్లెర్ల మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రకు బయలుదేరిన నాయకులు

**వలిగొండ ఏప్రిల్ 4 (వార్తావేదిక సూర్య):** ఈనెల 21న సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీని విజయవంతం చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ చేపట్టిన చైతన్య యాత్ర శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాకి చేరింది. ఈ చైతన్య యాత్రకు తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు తరలివెల్లి చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. బీబీనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జిల్లా కేంద్రానికి యాత్ర చేపట్టి అనంతరం భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి అనంతరం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జిట్టా బాల కృష్ణారెడ్డిది క్రియాశీలక పాత్రని




ఆయన ఆశయాలు సాధించాలంటే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకత్వంతోనే సాధ్యమని, అందుకు తెలంగాణలోని నలుమూలల ఉన్నటువంటి ఉద్యమకారులు ఏప్రిల్ 21న జరిగే ప్లీనరీని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా ఉద్యమకారులను కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కల్లెం లక్ష్మారెడ్డి, తొలి మలి ఉద్యమకారుడు బట్టు రామచంద్రయ్య, జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సాంస్కృతిక విభాగం కార్యదర్శి మల్ల వెంకటేశం గౌడ్ ,జిల్లా కార్యదర్శి స్వామి, కన్నెకంటి శ్రీనివాస్ చారి, ఐటి పాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, కొండూరు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలి

**తుర్క కాషా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్**

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 04(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన తుర్క కాషా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మంత్రి వర్గంలో ముస్లిం మైనారిటీ లకు చోటు లేదు. త్వరలో ఏర్పడే మంత్రి వర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి



విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం లో ముస్లిం మైనారిటీల పాత్ర చాలా పెద్దది అని అన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు కాంగ్రెస్ పార్టీకి 94% శాతం ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించింది అని ఆయన అన్నారు. కావున త్వరలో ఏర్పడే మంత్రి వర్గ విస్తరణ లో అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి ముస్లిం మైనారిటీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మైనారిటీ నాయకులు జానీ, హైమత్, గాలిబ్, రహీమ్, నసీరుద్దీన్, షరీఫ్, నజీర్, సలీం, మదార్ సాబ్, జహీరోద్దీన్, వలి పాషా, కరీం, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణ గాలి కాలుష్యంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**- కొండూరు సత్తయ్య ప్రాజెక్టు అధికారి**

**మోత్కూరు:ఏప్రిల్ 04(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాస్టిక్ పైన అవగాహన కార్యక్రమం పై ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య కల్పించారు. జూలై 1, 2022 న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమల్లోకి వచ్చిందని ప్రతిరోజు మనం నిత్యం వాడే జీవితంలో 19 రకాల ప్లాస్టిక్ వస్తువులను మన జీవన విధానంలో నిత్యం ఉపయోగించడం వలన అందులో కాడ్మీయం సీసం ఫ్యూర్ న్ దయాక్సిన్ లాంటి విష పదార్థాలు ఉండటం వలన మన శరీరంలోకి వెళ్లి మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు క్యాన్సర్ లాంటి వ్యాధులకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. మనం బట్ట నారతో చేసిన సంచులను మాత్రమే వాడాలన్నారు. వాటర్ ప్లాస్టిక్ ది కాకుండా స్టీలు బాటిల్ కాపర్ బాటిల్ వాడాలని గాజులాంటి పాత్రలు వాడాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా వారి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఎవరి ఆరోగ్యం వారి చేతిలో ఉందని. సమాజాన్ని మేల్కొపే అవగాహన ఒక విద్యార్థులకు మాత్రమే ఉంటుందని




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రవి .ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సీతారాముల వారి కల్యాణోత్సవంలో పాల్గొనండి

**ఆత్మకూరు (ఎం) ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లోని ఇంద్రనగర్ మెయిన్ రోడ్డు / అంగట్ల ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో రేపు తేది 05.04.2025 శని వారం రోజు 10:30 గం.లకు శ్రీ సీతారాముల వారి కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది కావునా తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులు భక్త జనులు హాజరై భగవంతుని సేవకు పాత్రులు కాగలరు అని ఆలయ ఉత్సవని ర్వాహకులు తుమ్మల సుజాత నర్సిరెడ్డి ఒక ప్రకటన లో తెలిపినారు.



## సి.ఎం.ఆర్.ఎఫ్.రిలీఫ్ ఫండ్ 60,000 చెక్ బాధితురాలికి అందజేత

**మోత్కూరు,ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ముక్కెర్ల బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది.. నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చమ్మ ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో బాధితురాలికి



రూ...60,000 చెక్కును శుక్రవారం నాడు దత్తప్పగూడెంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మ, యాదయ్య లు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు చింత చంద్రయ్య, వల్లపు వెంకన్న, ఎలుగు కోటిలింగం, నోముల సాయిలు, దేవసరి రాములు, ఎలుగు ఐలయ్య, వల్లపు యాదయ్య, ముక్కెర్ల భిక్షపతి, కత్తుల చంద్రయ్య,మామిడి అంజయ్య, రాములు, దుర్గయ్య మహిళ నాయకురాలు ముక్కెర్ల పద్మ,ఎలుగు గోపమ్మ, తొంట సుజాత, ముక్కెర్ల మంజుల, యూత్ కాంగ్రెస్ నాయకులు తొంటనరేందర్, ముక్కెర్ల మత్స్య గిరి, జిట్ట నవీన్, నోముల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి.యు భూములపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం

**మోత్కూరు,ఏప్రిల్ 04 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ఇలాంటి కార్యక్రమాలు చేయకూడదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బి.ఆర్.ఎస్.వి. మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు వారు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర సీ.ఎం గా ఉన్న రేవంత్ రెడ్డి సీఎం లాగా కాకుండా రియల్ ఎస్టేట్ ఏజెంట్ లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. హెచ్



.సి.యు.లో ఆందోళన చేస్తున్న విద్యార్థులను సిఎం హోదాలో గుంట నక్కలు అనడం సిగ్గుచేటన్నారు. 400ఎకరాల .పర్యావరణాన్ని కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫమైందన్నారు.ఈ భూములపై, సుప్రీంకోర్టు స్టే విధించడం హర్షణీయమని అన్నారు. హెచ్..సి.యు.లో తమ విద్యార్థి హక్కుల కోసం ఉద్యమించిన విద్యార్థులకు, అధ్యాపకులకు, వివిధ విద్యార్ధి సంఘాల నాయకులు కృతజతలు.తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో బి.ఆర్.ఎస్వి మండల నాయకులు జంగ శివ,పబ్బు ప్రవీణ్,జిట్ట సాయికుమార్, గనగాని రాజేష్,దాసరి నరేష్,దాసరి నవీన్ కుమార్,కూరెళ్ళ రమేష్,పొన్నెబోయిన మత్స్య గిరి, ,చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 04/04/2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,23,847/-**

**శ్రీ స్వామి వారికి 1160 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 58,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,04,600/- |
| కైంకర్యములు | - | 2501/- |
| సుప్రభాతం. | - | 8,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,06,500/- |
| వ్రతాలు | - | 88,800/- |
| వాహన పూజలు | - | 6,500/- |
| VIP దర్శనం | - | 1,35,000/- |
| ప్రచారశాఖ | - | 13,150/- |
| పాతగుట్ట | - | 18,250/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,90,500/- |
| యాదఋషి నిలయం | - | 67,304/- |
| సువర్ణ పుష్పార్చన | - | 40,000/- |
| శివాలయం | - | 6,300/- |
| శాశ్వత పూజలు. | - | 17,500/- |
| పుష్కరిణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 6,01,750/- |
| లాకర్స్ | - | 100/- |
| అన్నదానం | - | 4,352/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 50,000/- |
| ఇతరములు | - | 3,540/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన ప్రభుత్వ విప్

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
మండలం లోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇంజమూరి సాయిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బాధితున్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షుడు అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసిన మహేంద్ర నాథ్

**మోత్కూరు: ఏప్రిల్ 04 ( వార్త వేదిక సూర్య):** ఎస్సి వర్గీకరణ కోసం 3 దశాబ్దాల నుంచి పోరాటాలు నిర్వహించి వర్గీకరణ ను సాధించిన ఎం.ఆర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ను శుక్రవారం నాడు హైదరాబాద్ లో ఆయన నివాసంలో మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్



చిప్పలపల్లి మహేంద్రనాథ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ 3 దశాబ్దాలుగా కృష్ణ మాదిగ ఎస్.సి.వర్గీకరణ పోరాటాలు నిర్వహించడం వల్లనే సుప్రీంకోర్టు రాష్ట్ర రాష్టాలు వారీగా వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు.వర్గీకరణ కోసం పోరు సాగించిన మందకృష్ణ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ బి.ఆర్.ఎస్.రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, అనంతుల సత్యనారాయణ గౌడ్, బొంగురాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భా.జ.పా. నియోజకవర్గ సమావేశానికి హాజరైన మోత్కూరు నాయకులు

**మోత్కూరు: ఏప్రిల్ 04 (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సూర్యాపేట భాజపా జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు భా.జ.పా. తుంగతుర్తి నియోజవర్గ కార్యకర్త ల సమావేశం



సూర్యాపేటలోని ఆర్.ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుకన్య, ముద్ర వంటి రేషన్ షాపులలో 5 కీలోల బియ్యం అందించేది కేంద్ర ప్రభుత్వాని వెనని రానున్న ఎన్నిలల్లో ప్రజలలో తీసుకెళ్ళేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భా.జ.పా మోత్కూరు మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, మాజీ అధ్యక్షులు ధీటి సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, నాయకులు గుంటిసతీష్, నర్సింగ్ మహేష్, ముక్కముల నవీన్, బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ

**వలిగొండ ఏప్రిల్ 4 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని వెల్వర్తి గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, డీలర్ కడవేరు నరసింహ లు లబ్ధిదారులకు శుక్రవారం సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ




కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తెపు అంజయ్య, మాజీ ఎంపిటిసి ఎడవెల్లి సత్తమ్మ యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కల్యాకరి చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు బూడిద బిక్షం, వలిగొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఉక్కుర్తి చంద్రయ్య, పిట్టల గణేష్, బూడిద ఈదయ్య, పరకాల ముత్యాలు, బైరు సైదులు గౌడ్, నానమాల ఉప్పలయ్య, చెవ్వ వెంకటేశం, బూడిద పాపయ్య, కడవేరు యాదగిరి, మల్లం నరేష్, కలుకూరి శంకరయ్య, మల్లం ఉపేందర్, బొజ్జ కిష్టయ్య, మారబోయిన అంజయ్య, బూడిద జహంగీర్, కిషన్, లక్ష్మయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కల్యాకరి హరికృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మృతికి కారమైన దివిస్ కంపెనీపైన చర్యలు తీసుకోవాలి

**టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి**

**నారాయణపురం ఏప్రిల్ 04(వార్తా వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి నీ చౌటుప్పల్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు , వివిధ కంపెనీలో పని చేయుచున్న వర్కర్స్ యూనియన్ నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా వారు ఇచ్చినటువంటి సమాచారాన్ని గురించి చర్చించి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల సమావేశంలో హైకోర్టు న్యాయవాది నర్సి స్వామి మాట్లాడుతూ చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లోని దివిస్ కంపెనీలో పనిచేయుచున్న మహిళా వర్కర్



ఎంప్లాయ్ మానసిక ఒత్తిడికి లోనై దివిస్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న విషవాయులను పీల్చుకొని మృతి చెందడం అనేది చాలా బాధాకరం ఆ ఎంప్లాయ్ తరఫున న్యాయపరమైనటువంటి పోరటం చేయడానికి హైకోర్టు న్యాయవాదిగా ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.

రసాయనాలతో కాలుష్యం చెందినటువంటి నీరు వలన చాలామంది చనిపోవడం జరుగుతుంది కాబట్టి వారందరు తరుపున హైకోర్టు న్యాయవాదిగా న్యాయపరమైనటువంటి పోరాటానికి సిద్ధమని సామాజిక ఉద్యమాలకు సామాజిక చైతన్య వేదిక కార్యకర్తలంతా ముందు ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు శ్రీరామ్ నక్క రాజు ముశాం చంద్రశేఖర్ వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రజలు అచ్చిని కృష్ణయ్య, కడం పరమేష్, బలం బాలకృష్ణ,అచ్చిని మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 04 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకొనే విద్యార్థులు గురువారం రోజు వెలువడిన తెలంగాణ రెసిడెన్షియల్(గురుకులం)లో ప్రవేశలో ప్రతిభ కనబరిచిన చిన్నారులు.

చదివింది ప్రభుత్వ పాఠశాలలో విద్యలో మాత్రం ఏంతో చురుకైన వారు.కుర్మ గూడెం గ్రామానికీ చెందిన రాచకొండ సాక్షీ తండ్రి పరమేష్,కొమ్ము గమ్యశ్రీ తండ్రి జంగయ్య, పంగరెక్క పునీత్ సాయి తండ్రి యాదగిరి, అనంతల సాయి కుమార్ తండ్రి లక్మయ్య, బాలగొని ప్రణీత్ తండ్రి మల్లేష్,గుండుమల్ల మనింద్ర తండ్రి




నరసింహా, వారి పిల్లలు తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలో ప్రవేశం దొరికినందుకు వారి తల్లితండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వంశీకృష్ణకి ఉపాధ్యాయురాలు జ్యోతి కి ప్రతేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని వారి కృషి వల్లనే మా పిల్లలకు విద్య నైపుణ్యాలు మెరుగు పడ్డాయి అని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య తక్కువగా వుంది అని గ్రామం లోని పిల్లలు చాల వరకు ప్రైవేటు పాఠశాలకు వెళుతున్నారు అని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడీ లేకుండా ఆటలు అడుకోవడని పాఠశాలల్లో క్రీడ మైదానం మరియు అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది అని తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వా పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..**

**బొమ్మలరామారం, 4 ఏప్రిల్ (వార్తా వేదిక సూర్య):**
పేద ప్రజల కడుపునింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ వి ప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రేషన్ షాపులో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సంక్షేమానికై చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలట్, తహసిల్దార్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈదమ్మా యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ భరత్ కుమార్ , రేషన్ డీలర్ బేతాళ సంధ్య శ్రీనివాస్, మర్రి కృష్ణారెడ్డి, భగవంతరెడ్డి, గట్టు మైసమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ రాజు ముదిరాజ్, మహేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# తహాశీల్దార్ రాంప్రసాద్ సేవలు అభినందనీయం...

**- జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి**

**మోత్కూరు, ఏప్రిల్ 04 (వార్త వేదిక సూర్య):**
ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాహితం కోసం తహాశీల్దార్ రాం ప్రసాద్ నిరంతరం పనిచేశారని జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.

శుక్రవారం నాడు మోత్కూరులో ఎల్ .ఎన్. గార్డెన్ లో నిర్వహించిన మోత్కూరు తహాశీల్దారు రాంప్రసాద్ పదవీ విరమణ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ టైపిస్టు నుండి తహాశీల్దారు వరకు దాదాపు 40 ఏళ్లుగా నిశ్శబ్దత , క్రమశిక్షణను



ప్రసవిస్తూ ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాంప్రసాద్ ఉద్యోగి నిర్వహణ దైవంగా భావించి విధి నిర్వహణ అంకిత భావంతో అంకుటీత దీక్షతో అందరి మన్ననలు అందుకుని కష్టపడి తత్వమే ఇష్టంగా ఉన్నత విలువలతో పనిచేసి గుర్తింపు పొందిన వారిలో రాంప్రసాద్ ఒకరు ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై డి నాగరాజు, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ ఆర్. ఐ. లు సుమన్, ,శ్రీనివాస్ రికార్డు అసిస్టెంట్ల రాష్ట్ర అధ్యక్షులు దాసరి వీరన్న, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు





# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 5 (వార్త వేదిక సూర్య):**
మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కు శంకుస్థాపన చేసి,స్థానిక రాం నగర్ కాలనీ లో రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణి చేసి అనంతరం ఏర్పాటు చేసిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు అయిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అనంతరం మండలంలోని పల్లెర్ల లింగరాజు పల్లి గ్రామాలలో పాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, జై బాపు జై బీమ్ జై సంవిధన్ జిల్లా కో ఆర్డినేటర్ సంధ్య రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పాక్స్ చేర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జడ్ పి టీ సీ కోడిత్యాల నరేందర్ గుప్తా,ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పాక్స్ వైస్ చెర్మన్ గంధమల్ల జహంగీర్,పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అన్నిగ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,డైరెక్టర్ లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్ తీసుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ ఎఫ్.ఐ డిమాండ్

**మోత్కూరు: ఏప్రిల్ 04 ( వార్త వేదిక సూర్య):**
మోత్కూరు పట్టణంలో ఉన్నట్లువంటి ఉన్నా శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం 2025-06 అకడమిక్ సం... ప్రారంభించముందే అడ్మిషన్లు తీసుకుంటూ, పైతరగతులకు పాఠ్యపుస్తకాలను తక్షణమే కొనుగోలు చేయాలంటూ విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్న ఆ పాఠశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్.ఎఫ్.ఐ) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారంనాడు ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఆ పాఠశాలను సందర్శించి..అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అడ్మిషన్ల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న విషయంపై ఎం.ఈ.ఓ.దృష్టికి తీసుకపోయిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను ఎవరు చేర్పించవద్దని విద్యార్థి తల్లిదండ్రులకు అనిల్ కుమార్




విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్.ఎఫ్.ఐ. నాయకులు పెరిక రాజేష్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరునీ రఘునాథరాజు**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారము 5 ఏప్రిల్ 2025 శనివారం రోజున ఉదయం 10:30 నిమిషాలకు మోటకొండూరు మండల కేంద్రంలో నీ చౌక ధరల దుకాణం లో ప్రభుత్వ ఉచిత సన్నబియ్యం పంపిణీ . కార్యక్రమం ప్రారంభిస్తారనీ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రేసిడెంట్ భాస్కరుని



రఘునాథ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం, అనంతరం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఉందనీ అన్నారు.ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు మండల మహిళా అధ్యక్షులు వివిధ గ్రామ శాఖల మహిళా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.






## మద్దిమడుగు హనుమాన్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందుకున్న నాంపల్లి మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతులు

### ఆంజనేయస్వామికి సేవ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం:ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి

**నాంపల్లి ఏప్రిల్ 4 న్యూస్(వార్త వేదిక సూర్యా):**
నాగర్ కర్నూలు జిల్లా, పదర మండలం పరిధిలో గల మద్దిమడుగు గ్రామంలో గల అత్యంత ప్రసిద్ధి చెందిన,భక్తుల కోరికలు తీర్చే శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానంలో తేదీ 10/04/2025 నుండి 12/04/2025 వరకు జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలకు దేవస్థాన కమిటీ చైర్మన్ దేశవత్ రాములు,దేవస్థాన ప్రధాన అర్చకులు వీరయ్య గారు,చందు నాయక్ గారు హైదరాబాద్ లోని తన నివాసం లో నాంపల్లి మండల మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతులను కలిసి వారికి హనుమాన్ జయంతి ఉత్సవాలలో పాల్గొనాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మద్దిమడుగు ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలకు ఆహ్వానం అందుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది అని, స్వామి వారికి సేవ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు.

## తెలంగాణ గ్రాడ్యుయేట్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గుత్తా

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 4(వార్తా వేదిక సూర్య):**
నల్గొండ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గ్రాడ్యుయేట్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ అసోషియేషన్ 2025 డైరీ , మరియు క్యాలెండర్ ను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉంటు వ్యసాయానికి సంబందించిన తగు సలహాలు, సూచనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకూరి యాదగిరి గౌడ్,జిల్లా అధ్యక్షులు అభిలాష్ రెడ్డి,సెక్రెటరీ నవీన్, కోశాధికారి కీర్తన, ముజహిద్, అబ్దుల్ సత్తార్,విష్ణు వర్ధన్ రెడ్డి, మానిశా, పి ఎ రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## వట్టిమర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 4(వార్తావేదిక సూర్య):**
చిట్యాల మండల కేంద్రంలోని, వట్టిమర్తి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన.,



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిట్యాల సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి దాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు రైస్ మిల్లర్లు ఎలాంటి పొరపాట్లు చేస్తే ఉపేక్షించే లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నివేళలా అన్ని రకాల సదుపాయాలను అందిస్తూ అన్ని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు.



# అభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని సహించను

- చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు పనులకు వెంటనే సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశం
- రోడ్డు మీదికి వచ్చిన ఇల్లీగల్ బాల్కనీ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశం
- చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు ఏప్రిల్ 04(వార్త వేదిక సూర్య):**
మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, రోడ్డు వెడల్పులో ఆస్తులు కోల్పోతున్న యజమానులతో కలిసి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు నిలిచిపోవడానికి కారణాలు పరిష్కరించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు... దీంట్లో భాగంగానే తక్షణమే పెండింగ్ లో ఉన్న 400 మీటర్ల రోడ్డు వెడల్పు కు సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.. రెండు కిలోమీటర్ల పొడవుతో చండూరు పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు 1600 మీటర్ల పొడవు వరకు పూర్తయ్యాయి... మిగిలిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వేయొచ్చు, ఆ తర్వాత రోడ్డు వెడల్పు లో ఇరువైపులా ఎంతమంది ప్రైవేట్ ఆస్తులు కోల్పోయే అవకాశం ఉంది అనే విషయాలకు సంబంధించి సమగ్రమైన రిపోర్టు అందజేయాలని అధికారులను ఆదేశించారు మనం శాశ్వతం కాదని మనం చేసే అభివృద్ధి శాశ్వతమని ఇప్పుడు చేసే రోడ్డు వెడల్పు పనులు రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు పనికొస్తాయని అన్నారు రోడ్డు వెడల్పు అభివృద్ధిలో ఆస్తులు కోల్పోయే వారికి వీలైనంత వరకు ఎవరికి నష్టం కాకుండా చేస్తానని హామీ ఇచ్చారు ఈ రెండు కిలోమీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులే కాకుండా భవిష్యత్తులో 6 కిలోమీటర్లు ఉన్న చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు రోడ్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

చండూరు పట్టణంలో 60 ఫీట్ల వెడల్పుతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసుకోవాలని వీటితోపాటు రాబోయే 25 సంవత్సరాలకు సరిపడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమా వేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, ట్రస్మ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, షాపులు కోల్పోతున్న యజమానులు, చండూరు నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

### సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 4(వార్త వేదిక సూర్య):**
చత్తీస్గడ్‌లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలని, ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం డేవిడ్ కుమార్, ప్రముఖ అడ్వాకెట్ దర్శనం నరసింహ, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగన్న, బీసీపీ రాష్ట్ర కార్యదర్శి కె. పార్వతాలు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున,లు డిమాండ్ చేశారు. స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఇందూరు సాగర్ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. దేశంలో ఇప్పటికె ప్రభుత్వ రంగాలను కర్పొరేట్ కు కట్టబెట్టారని, నేడు అడవి సంపదను అదానికి అప్పగించడానికి 2026 మార్చి నాటికి అడవుల నుండీ ఆదివాసులను గెంటివేయడానికి ఆఫరేషన్ కగార్ ను తీసుకొచ్చిందని అన్నారు, దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజానీకం జల్, జంగిల్, జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల విరోచిత పోరాటంపై క్రూర మరణ కాండను అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకువచ్చారని వెంటనే ఉపసంహరించు కొని, అడవులను కాపాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అటవీ సంపదను కట్టబెట్టే ఒప్పందాలనేటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి ఆదివాసి జాతి రక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని డిమాండ్ చేశారు.



ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా బాద్యులు చింతమల్ల గురుజీ, రైతాంగ ప్రతిఘటన వేదిక రాష్ట్ర బాద్యులు గూడూరు జానకి రాంరెడ్డి, తెలంగాణ ప్రజా ప్ర%శీ%ట్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడ్ల సైదులు,ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఎరుకల హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మనుపాటి బిక్షం,విద్య పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆర్. విజయకుమార్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జి రవి, బీరెడ్డి సత్తిరెడ్డి, అరుణదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం, డి. టి. ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు, రాములు, ఐ.ఎఫ్.టి.యూ నాయకులు బొంగరాల నరసింహ, రావుల వీరేష్, టి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి,పి. ఓ. డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రాటిక్ రివాల్యూషనరి నాయకులు పంగ రవి, డి.వై.ఎఫ్.ఐ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి,పి. వై.ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వి చారి,దుర్గయ్య, మొత్కూర్ శ్రీనివాస్, ఆంగోతు శ్రీను నాయక్, నాగబాబు, కల్లూరు అయోధ్య,లు పాల్గొని మాట్లాడారు.






# రాజీవ్ యువ వికాస పథకం కింద
# అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 4(వార్తావేదిక సూర్య):**
రాజీవ్ యువ వికాస పథకం కింద అర్హులైన యువత పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,ఈబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందే విధంగా నల్గొండ జిల్లాలో యువతకు అవగాహన కల్పించడంలో భాగంగా షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .యడవల్లి గ్రామంలో రాజీవ్ యువ వికాస పథకంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జి. యడవల్లి గ్రామం అత్యంత వెనుకబడిన గ్రామమని, గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకుగాను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు తాను గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా అవసరమైతే గ్రామానికి ప్రత్యేక మంజూరీలు ఇవ్వడం పై దృష్టి పెడతామన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని, స్థానికత చాలా ముఖ్యమని, ఈనెల 14 లోగా ఈ పథకం కింద ఆర్థిక సహాయం కోరే వారు దరఖాస్తు చేసుకోవాలని, నాలుగు లక్షల రూపాయల వరకు ఈ పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు .దరఖాస్తుతో పాటు, రేషన్ కార్డును జతచేయాలని, ఒకవేళ రేషన్ కార్డులు లేనట్లైతే ఆదాయం, కులం ధ్రువపత్రాలు సమర్పించాలని, స్థానికతహసిల్దార్ 24 గంటల్లో వీటిని జారీచేయాలని పక్కనే ఉన్న తహసిల్దార్ పద్మను ఆదేశించారు. దరఖాస్తుదారులు వారి వివరాలను పారదర్శకంగా సమర్పించాలని, అందరూ ఒకే రకమైన యూనిట్ కు దరఖాస్తు చేసుకోకుండా వివిధ రకాల యూనిట్లు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు చేయాలని,

ఈ విషయాన్ని ఎంపీడీవో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, ఒకవేళ అందరూ ఒకే యూనిట్ కు దరఖాస్తు చేసినట్లయితే దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు.ఇదివరకే ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తులు సైతం అనుమతించడం జరుగుతుందని, దరఖాస్తు లను ఈనెల 14 వరకు స్వీకరించిన అనంతరం దరఖాస్తులపై విచారణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ధ్రువపత్రాలు ఉన్న గ్రామంలోనే దరఖాస్తుదారులు దరఖాస్తు చేయాలని , మండల స్థాయిలో విచారణ అనంతరం జిల్లా స్థాయిలో తన సమక్షంలో దరఖాస్తులపై విచారణ నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఎస్సీ ,ఎస్టీ , మైనార్టీ ,బీసీ యూనిట్లకు కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు. మళ్లీ ప్రత్యేకించి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

మహిళలు పెద్ద సంఖ్యలో రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని, మహిళలకు మహిళ శక్తి ఉన్నప్పటికీ దీని ద్వారా దరఖాస్తు చేసుకుంటే కిరాణా లేదా సూపర్ మార్కెట్ వంటివి అభివృద్ధి పరచుకోవడానికి అవకాశం ఉందని, అందువల్ల భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే దరఖాస్తు దారులు పూర్తిగా వారి వివరాలు మాత్రమే ఇవ్వాలని, ఇతరుల వివరాలను దరఖాస్తుల్లో చేర్చ వద్దని స్పష్టం చేశారు. రాజీవ్ యువశక్తికి సంబంధించి దరఖాస్తు సమర్పించే విషయంలో ఏవైనా సందేహాలను స్థానిక తహసిల్దార్ లేదా ఎంపీడీవోను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. రాజీవ్ యువ వికాస పథకం కింద జి .ఎడవల్లి నుండి అత్యధిక దరఖాస్తులు వచ్చేలా చూడాలని ఆమె కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.మాన్య నాయక్, ఆర్డీవో
వై. అశోక్ రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య, శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు మాట్లాడారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఎడవల్లి చెరువు అలుగు ను పరిశీలించారు. అలుగు మరమ్మతులకై తగు ప్రతిపాదనలు పంపించాలని ఆర్డీవోను, ఎంపీడీవోను ఆదేశించారు.

# రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం..

- సన్నధాన్యానికి కింటాకు 500 రూపాయల బోనస్
- ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయం
- మంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 4 (వార్తా వేదిక సూర్య):**
రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తామని గొల్లగూడ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు అన్నారు. శుక్రవారం ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం గొల్లగూడ ఆధ్వర్యంలో ముషంపల్లి,రసూల్ పురం, గుండ్లపల్లి,కంచనపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను మంత్రి ఆదేశాల మేరకు డైరెక్టర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, అందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.సన్నధాన్యం పండించిన రైతులకు కింటాకు 500 బోనస్ కల్పిస్తుందని తెలిపారు.రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించడం చాలా అభినందనీయమని అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రేషన్ మాఫియా ఉండదన్నారు. రైతులు సన్న ధాన్యం పండించి ప్రభుత్వానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ తవిటి కృష్ణయ్య, డైరెక్టర్లు దేప వెంకటరెడ్డి,సయ్యద్ హాశం, రుద్రాక్షి వెంకన్న, మందడి వెంకట్,చింత ఎల్లయ్య,దోటి అంజయ్య,సెక్రటరీ అనంత రెడ్డి, రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అయోధ్యలో హిందీ సాహిత్య పుస్తకాలు ఆవిష్కరణ

**అయోధ్య, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):**
అయోధ్య స్వదేశ్ సన్మాన్ భూషణ్, స్వదేశ్ భారత్ మహాకుంభం కార్యక్రమం ఏప్రిల్ ఒకటి నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు అయోధ్య కళావతి ప్యాలెస్ లో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హిందీ సాహిత్య పుస్తకాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథి పద్మశ్రీ డాక్టర్ శ్యామ్ బిహారీ అగర్వాల్, అయోధ్య కళా కుంభ్ అధ్యక్షులు సాగర్ ప్రజాపతి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ తదితరుల చేతుల మీదుగా జామి ప్రసాదరావు వారి యొక్క సాహిత్య సంపాదకులుగా 15 పుస్తకాలు ఈ కార్యక్రమంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ తన రచనలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పుస్తకాలు గొప్ప పుస్తకాలు ఆవిష్కరించడం గర్వంగా ఉంది అన్నారు. ఆయన తన రచనలు గురించి వివరిస్తూ హిందీ సాహితిక ఇతిహాస్, శిక్షా మనోవిజ్ఞాన్, భాషా శిక్షణ, తొలినాత్మక అధ్యాయం, పర్యావరణ అధ్యాయం, హిందీ భాషా వ్యాకరణ్, భారతీయ సాహిత్య, భారత్, సాహిత్య ఆర్య సమాజ, కావ్య ధార, స్వతంత్ర భారత స్వతంత్ర సాహిత్య, భాషా శిక్షం శాస్త్రి, కథ సరోవర్ సాహితీ మంథన్ తదితర పుస్తకాలు ఆవిష్కరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.




# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బాల్యం వెంకటాచలపతి ప్యానల్ విజయం, పలువురు సన్మానం

**చౌటుప్పల్, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక కోసం గురువారం జరిగిన ఎన్నికలలో బాల్యం వెంకటా చలపతి ఆధ్వర్యంలో నామినేషన్లు దాఖలు చేసిన పూర్తి ప్యానెల్ విజయం సాధించింది. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బాల్య వెంకటాచలపతి, ఉపాధ్యక్షుడిగా రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా అల్లి స్వాతి, కోశాధికారిగా జెల్లా రమేష్, గ్రంథాలయ కార్యదర్శిగా జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా



మహమ్మద్ ఖయ్యూం పాషా, పి కిరణ్ లు విజయం సాధించారు. బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకపక్షంగా విజయం సాధించిన బాల్యం వెంకటాచలపతి ఫ్యానల్ ను శుక్రవారం పలువురు న్యాయవాదులు, పలు దేవాలయాల కమిటీల చైర్మన్లు అభినందిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు.



# అభివృద్ధి పనులను పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి

**చౌటుప్పల్, ఏప్రిల్ 4,(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి పరిశీలించారు. చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ అప్లికేషన్ లు పరిశీలించారు. చౌటుప్పల్ కేంద్రంలో సన్న బియ్యాన్ని పంపిణీ చేసి పథకాన్ని ప్రారంభించారు. అదే విధంగా మండలంలోని మసీదుగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను జడ్పీ సీఈవో శోభారాణి పరిశీలించారు. సీఈఓ వెంట ఎంపీడీఓ సందీప్ కుమార్ తదితర సిబ్బంది ఉన్నారు.









# మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు అరెస్ట్

### వీరి వద్ద నుండి 24మోటార్ సైకిల్ స్వాధీనం

### వీటి విలువ రు.18,20,00,సెల్ ఫోన్ లు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ : శరత్ చంద్ర పవార్

**నల్గొండ బ్యూరో,ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):**
మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసివారి వద్ద నుండి 24మోటార్ సైకిల్ లను,3 సెల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నారు.వీటి విలువ రూ.18,20,000 చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఈ మధ్య కాలములో నకిరేకల్ పట్టణ పరిధిలలో మోటర్ సైకిళ్ళ వరుస దొంగతనాలు జరుగుతున్నందున ఎస్.పి.శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సి.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గురువారం నకరేకల్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్,యస్.ఐ లచ్చి రెడ్డి, సిబ్బంది శ్రీను,సురేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లులు 100 డయల్ సిబ్బంది తో నకరేకల్ టౌన్ లోని ఇందిరా గాంధి బొమ్మ చౌరాస్తా వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.

ఆ సమయంలో ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ టీస్ 05 ఈపి 6553 నెంబర్ గల దాని మీద పాలడుగు అశోక్ ఇంకో నెంబర్ ప్లేట్ లేని స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ మీద ఇద్దరు వ్యక్తులు తిప్పర్తి రోడ్ వైపు నుండి వస్తుండగా, అట్టి రెండు మోటార్ సైకిల్లను ఆపి డాక్యుమెంట్లు,లైసెన్స్ లను అడగగా,వారి వద్ద ఇలాంటి డాక్యుమెంట్స్ లేనందున, మొదట మోటార్ సైకిల్ను ఈ చలనా చెక్ చేయగా,ఇట్టి నెంబర్ గ్లామర్ మోటార్ సైకిల్దిగా ఉండడంతో, బైక్ వేరే,నెంబర్ వేరే వుండగా అనుమానం వచ్చి వారిని విచారించగా అట్టి మోటార్ సైకిల్ నడుపుచున్న వ్యక్తి పాలడుగు అశోక్ తాను అట్టి మోటార్ సైకిల్ ను నకరేకల్లో దొంగతనం చేసాడని అట్టి మోటార్ సైకిల్కు వున్న టీఎస్-05- ఈటి-3097 నెంబర్ ప్లేట్ ను తీసి వేసి తన వద్ద వున్న ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్కి పరశురాములు యొక్క గ్లామర్ బైక్ నెంబర్ ప్లేట్ను బిగించి ఎవరికి అనుమానం రాకుండా తిరుగుచున్నాడని,తాను ఏర్పుల పరశురాములు,బోడ సాయిరాంలు ముగ్గురుపై నకరేకల్లో9 కేసులు,సూర్యాపేట1కేసు, చౌటుప్పల్1కేసు, హయత్ నగర్3 కేసులు,వనస్తలిపురం1కేసు, ఎల్బినగర్5కేసులు, చైతన్యపురి1 కేసులున్నాయి.

మిగతా రెండు మోటార్ సైకిల్ ల యొక్క వివరాలు తెలియనందున కేసు ఏరియాలలో 24మోటార్ సైకిల్ లను, హోటల్ల ముందు,బార్ షాప్ ల ముందు, ఇండ్ల ముందు పార్క్ చేసిన వాటిని పాత తాళం చెవిలతో లాక్ ఓపెన్ చేసి దొంగిలించి,వాటిలో కొన్నింటిని పరశురాములు, సాయిరాంలు11 బైక్లను వారికి తెలిసిన వారికి అమ్మేశారు,మిగతా13బైక్ లను నిర్మాణంలో వున్న పాలడుగు అశోక్ ఇంటి వెనుకాల వద్ద దాచిన వాహనాలతో పాటు వారి వద్ద నుండి మొత్తం24మోటార్ సైకిల్ లను నేరస్తుల నుండి స్వాదీన పరుచుకొని శుక్రవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.ఈ దొంగతనాల కేసును నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సి.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టుబడి చేసిన యస్.ఐ లచ్చి రెడ్డి, సిబ్బంది వెంకటేశ్వర్లు, శ్రీను, సురేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లును జిల్లా యస్పీ అభినందించారు.

# కెసిఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణయుగం

### తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ దుర్భిక్షం

### 2017 నాటికి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించాం

### విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ధ్వజం

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):**
తెలం గాణ రాష్ట్రంలో మళ్లీ దుర్భిక్షం వచ్చిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై తీరు పై ధ్వజమెత్తారు.శుక్రవారం నల్ల గొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.రాష్ట్రంలో 2014 కంటే ముందు ఉన్న దుర్భిక్షం మళ్లీ వచ్చిందని ఆవేదన చెందారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో కేసీఆర్ హయాంలో వ్యవసాయం స్వర్ణయుగంలా ఉండేదని 2017 నాటికి 40 లక్షల టన్నుల ధాన్యాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ఇద్దరు మంత్రులు వున్నా సమీక్షలు లేవని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఒరిగింది శూన్యమని రైతులు హరిగోస తీస్తున్నారని మం డిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అన్ని రంగాలలో విఫలం చెందాలని విమర్శించారు.

రైతులను అన్ని రకాలుగా మోసం చేశారని ధ్వజమె త్తారు.నేటికీ రుణమాఫీ కాలేదని, రైతు భరోసా రాలేదని,ధాన్యం కొ నుగొళ్లు లేవని,బోనస్ అందక రైతులు అప్పుల పాలయ్యారని ఆగ్ర హం వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 30 శాతం కూడా రైతులకు రుణమాఫీ కాలేదని మంత్రులు కమిషన్లు తీసుకుంటూ దళారులకు అమ్ముడుపోయారని



ఆరోపించారు.నల్లగొండ జిల్లాలో ధాన్యానికి మద్దతు ధర రావడంలేదని, బిఆర్ఎస్ హయాంలో మిలన్ల వద్ద ఉండి పర్యవేక్షణ చేస్తూ రైతులకు మద్దతు ధర అందించినట్లు గుర్తు చేశారు. నేడేమో మిల్ల ర్లు దళారుల వద్ద కమిషన్లు మంత్రులు కమిషన్లను తీసుకుంటూ రైతులను నట్టేట ముంచుతు దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నల్లగొండ జిల్లాలో ఎక్కడ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, బోనస్ అంశం బోగస్ అయిందని విమర్శించారు.ఎవ్వరు ప్రశ్నిస్తే వారి పై కేస్ లు పెట్టి భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. గాల్లో హెలికాప్టర్ లలో తిరుగుతూ ఎంజాయ్ చేస్తున్నారు.ప్రజల సమస్యలు పట్టించు కోవడం లేదు. అధికారులు కూడా కాంగ్రెస్ కార్యకర్తల్లాగా మాట్లాడు తున్నారన్నారు.జిల్లా కలెక్టర్ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలి.అంతే కానీ కాం గ్రెస్ కార్యకర్తలగా మాట్లాడొద్దని పేర్కొన్నారు.జిల్లా మంత్రి సోయి లేకుండా తిరుగుతున్నాడని, పోలీసులు కూడా అతి చేయొద్దని చ ట్టం ప్రకారం

నడుచుకోవాలన్నారు.బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని,అధికారులు నిబంధనల ప్రకారం నడు చుకోవాలి,ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర,జిల్లా నాయకులు తండు సైదులు గౌడ్,రేగట్టే మల్లికార్జున్ రెడ్డి,నిరంజన్ వలి,బోనగిరి దేవేందర్,అయితగోనీ యాదయ్య, దీప వెంకటరెడ్డి,రావుల శ్రీనివాస్ రెడ్డి,జాఫర్ అలీ,ప్రసన్నకుమార్, అవిటి కృష్ణ,కొండూరు సత్యనారా యణ,జమాల్ ఖాద్రి,మారగోని గణేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పిస్తాం

### దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ : మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):**
దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని ఆయన చెప్పారు.

అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధు లందరిని భాగస్వామ్యం చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతకుమారితో కలసి జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతి నిధులతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ పథకంలో 80 శాతానికి పై చిలుకు బడుగుబలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ది పొందనున్నారని, సన్నబియ్యం పంపిణీకార్య క్రమానికి ప్రజల నుండి విస్తృతమైన ఆదరణ లభించడంఆనంద దాయకమన్నారు.ఇప్పటికే కొన్ని జిల్లాల్లో 99 శాతం మేర పూర్తి కాగా మరొకొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు.అదే సమయంలో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అంతే కాక సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో లబ్ధిదారులతో కలసి ప్రజాప్రతినిధులు భోజనం చెయ్యాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకీ తీసుకు పోవడంలో అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు.

అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు




ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు.అవకతవకలకు పాల్పడ్డట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని,చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

సంవత్సరానికి13,000 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్నిపేదప్రజలందరికీ అందిస్తున్నామన్నారు.అంతే గాకుండా అర్హులైననిరుపేదలందరికి త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉంటుందని ఆయన ప్రకటించారు. బి.పి.ఎల్, కుటుంబాలకు అందించే తెల్ల రేషన్ కార్డులు త్రివర్ణములో ఏ.పి.ఎల్ కుటుంబాలకు అందించే కార్డులు గ్రీన్ కలర్లో రూపొందించ




బడుతున్నాయన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యే నాటికి 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2.81 లక్షల మంది లబ్ధిదారులు నమోదు అయ్యి ఉన్నారని ఆయన గుర్తుచేశారు.గడిచిన పదేళ్ళ పాలనలో కేవలం 49,479 కార్డులు మాత్రమే మంజూరు చేశారని ఆయన అన్నారు.పైగా కొత్తగా సభ్యులను నమోదు చేసే ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు.ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు 30 లక్షల కొత్త కార్డుల మంజూరు ఉంటుందని తద్వారా కోటి పది లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తామని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫిడెన్స్కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్ జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి కర్రీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్‌గా సర్టిఫికెట్ పొందిన కరకాల సుదర్శన్

**భువనగిరి, ఏప్రిల్ 4, (వార్త వేదిక సూర్య):**
ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హోటల్ గ్రాండ్ మినార్వ్‌లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించిన 50 రోజుల ఆన్ లైన్ మరియు రెండు రోజుల ఆఫ్ లైన్ సెషన్ ట్రైన్ ది ట్రైనర్ శిక్షణ అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ భువనగిరి పట్టణానికి చెందిన ఎల్ఐసి లో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న టువంటి కరకాల సుదర్శన్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ అధినేత, ఫౌండర్, మోటివేషనల్ స్పీకర్ శ్రీ డాక్టర్ గంప నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సినీ నటుడు, వక్త, రచయిత, మోటివేషనల్ స్పీకర్ శ్రీ కె.వి ప్రదీప్ గారితో పాటు ఇంపాక్ట్ నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి కె మాధవి, ఎల్ రమేష్, మహేందర్, వి.వి రమణ, విజయ్, శివ మెంటార్స్ కో మెంటర్స్ పాల్గొనడం జరిగింది






ఈ సందర్భంగా కరకాల సుదర్శన్ మాట్లాడుతూ... నేటి సమాజంలో చాలా మంది యువతీ, యువకులు విద్యార్థి దశలో వారి యొక్క జీవిత లక్ష్యాలను ఎంచుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని వాళ్లకు తెలియకుండా వాళ్లలో ఉన్నటువంటి సృజనాత్మకతను వెలికితీయ దానికి టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో మున్ముందు నిర్వహిస్తామని, సమాజంలో నెలకొన్నటు వంటి బాల్యవివాహాలు మహిళలపై అత్యాచారాలు ఇవిటీజింగ్, డ్రగ్స్ తదితర అభివృద్ధికి నిరోధక అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసే దిశగా ప్రస్తుతం నేటి యువత సెల్ ఫోన్లకు బానిసలు అయ్యారని మత్తు పదార్థాలకు బానిసలై అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని భౌతికంగా దండించడానికి బదులు మానసికంగా మార్చేందుకు ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యువతను సన్మార్గంలో నడిపే దిశగా ఈ క్లాసుల్లో శిక్షణ మాకు శిక్షణ ఇవ్వడం



జరిగింది మాకు ఈ శిక్షణ కాలంలో సహకరించినటువంటి మా టీం మెంటార్స్ కోమెంటార్స్ అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ స్వచ్ఛందంగా పని చేస్తుందని తెలంగాణ పాఠశాలల, కళాశాల యజమాన్యం మా సేవలను ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## నవీన్‌చంద్ర ఇన్వెస్టిగేటివ్ ఎలా ఉండబోతుందంటే?



తెలుగు, తమిళ సినిమాల్లో ప్రేక్షకాదరణ పొందిన ట్యాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర అప్ కమింగ్ బైలింగ్వల్ థ్రిల్లర్ 'లెవెల్' లో లీడ్ రోల్ లో నటించారు. గతంలో సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఎ.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఒక ఇంటెన్స్ కథనాన్ని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర, శశాంక్, ఆడుకలం నరేన్ పోలీసులుగా, ముసుగు ధరించిన వ్యక్తిగా ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్ చాలా క్యురియాసిటీని పెంచుతోంది. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది.



## కృష్ణకాంత్ లిరిక్స్‌తో 'చౌర్య పాఠం' సాంగ్



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-కామెడీ డ్రామా 'చౌర్య పాఠం'తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్. నాగ చైతన్య ప్రమోషనల్ సాంగ్ లాంచ్ చేశారు. అలాగే ఆడ పిశాచం సాంగ్ వైరల్ అయ్యింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమా నుంచి 'ఒక్కసారిగా' సాంగ్ లాంచ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి సాంగ్ ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ బ్యూటీఫుల్ గా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ ఇన్‌స్టెంట్ హిట్ గా నిలిచింది.

ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు.

## తెలంగాణ గవర్నర్‌తో 'సోదరా' టీం

క్యాన్స్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకం పై సంపూర్ణేష్ బాబు, సంజోష్ హీరోలుగా, బాబు మోహన్, ప్రాచీబంసాల్, ఆర్తి గుప్తా ప్రధాన పాత్రలో మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో చంద్ర చాగండ్ల నిర్మిస్తున్న అన్నదమ్ముల అనుబంధ కుటుంబ కథ చిత్రం "సోదరా". ఈ చిత్రం అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. కాగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మగారిని సంపూర్ణేష్ బాబు, సంజోష్, దర్శకుడు మోహన్ మేనం పల్లి మరియు ఇతర సోదర టీమ్ సభ్యులు ఇటీవల గౌరవప్రదంగా కలిశారు. వారిని కలిసి సోదరా చిత్ర విశేషాలు తెలియజేసి "ఏప్రిల్ 25న మా సోదరా చిత్రం విడుదల అవుతుంది, మా చిత్రాన్ని తప్పక చూడాలి" అని విన్నపించుకున్నారు యూనిట్ సభ్యులు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చిత్ర కథ విన్నీ "ఇలాంటి పల్లెటూరి కుటుంబ కథలు, అన్నదమ్ముల విలువలు ఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులకి అందించాలి, ఇలాంటి చిత్రాలు మంచి విజయం సాధించాలి అని కొనియాడారు. ఆయన సోదరా చిత్రాన్ని తప్పక చూస్తాను" అని భరోసా ఇచ్చారు.



## 'ఒక బృందావనం" కాన్సెప్ట్ అలరిస్తుందా?

ఈ మధ్య కాలంలో హృదయానికి హత్తుకునే సాహిత్యంతో.. మనసును తాకే స్వరాలతో.. మైమరిపించే నేపథ్య గానంతో వచ్చే పాటలు చాలా అరుదుగా ఉంటున్నాయి. సరిగ్గా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ అండ్ హార్ట్‌టచ్చింగ్ సాంగ్ ఒకటి 'ఒక బృందావనం' నుంచి విడుదలైంది. పసి పసి తనమే...ఎలా.. పరుగులు తీసే ఏరులా అని కొనసాగే ఈ పాటకు ప్రముఖ గీత రచయిత ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. చిన్మయ శ్రీపాద ఆలపించిన ఈ పాటకు సన్ని అండ్ సాకేత్ స్వరాలను అందించారు. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. తాజాగా విడుదల చేసిన ఈ పాట అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

ఎంతో హాయిగా కొనసాగే ఈ పాట థియేటర్‌లో ప్రేక్షకులకు కూడా మంచి అనుభూతినిస్తుంది. ఈ చిత్రంలో వినో దంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనేట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.



## సింగిల్ నుంచి ఫస్ట్ మెలోడీ

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హెూల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యాఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్- శిల్పి ఎవరో రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడిగా తన వెర్సటాలిటీని ప్రజెంట్ చేసే ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రీమణి రాసిన సాహిత్యం, హీరో శ్రీ విష్ణు తన జీవితంలోని ఇద్దరు స్పెషల్ అమ్మాయిలు కేతిక శర్మ, ఇవానా ఈ పాటలో కనిపిస్తారు. యాజిన్ నిజార్ సోల్ ఫుల్ వోకల్స్ తో సాంగ్ ని అలపించారు. బ్యూటీఫుల్ విజువల్స్ తో కూడిన ఈ సాంగ్ లో శ్రీ విష్ణు క్యారెక్టర్ చార్మ్ అద్భుతంగా వుంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. చసింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

## 'డియర్ ఉమ' ఏ కథతో రాబోతుందంటే?

ఆడియన్స్ ప్రస్తుతం రెగ్యులర్ ఫార్మాట్ చిత్రాల కంటే.. డిఫరెంట్ కంటెంట్, కాన్సెప్ట్ చిత్రాలను చూసేందుకు ఇష్టపడుతున్నారు. కొత్త పాయింట్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు. అలాంటి ఓ కొత్త పాయింట్‌తో ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా 'డియర్ ఉమ' చిత్రం తెరకెక్కింది. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా చేసిన ఈ చిత్రం ప్రస్తుతం ఆడియెన్స్ ముందుకు రానుంది. అలా మల్టీ టాలెంటెడ్ తెలుగమ్మాయి సుమయ రెడ్డి ఈ మూవీని సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద నిర్మించారు. ఇందులో సుమయ రెడ్డి, పృథ్వీ అంబర్ జంటగా నటించారు. ఈ మూవీకి నిర్మాతగా సుమయ రెడ్డి.. లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్ తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**